జోగులాంబ ఆలయంలో భక్తుల రద్దీ

- నేటి నుంచి సామూహిక కార్తీక దీపోత్సవం

అలంపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : అలంపూర్ పుణ్య క్షేత్రంలో భక్తుల రద్దీ నెలకొన్నది. కార్తీకమాసం ఆదివారం కావడంతో భక్తులు జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం వద్ద బారులు తీరారు. ముందుగా తుంగభద్ర నదిలో పుణ్య స్నానాలు ఆచరించి నదిలో కార్తీక దీపాలను వదిలారు. అదేవిధంగా స్వామి, అమ్మవారి ఆలయాల ముందు కార్తీక దీపాలను వెలిగించారు. తదుపరి స్వామి, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నేటి నుంచి సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దీప్తిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ సోమవారం, ఏకాదశి, పౌర్ణమి, అమావాస్య తిథులలో సాయంత్రం 6:00 గంటలకు దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు దేవస్థానం తరపున ఉచితంగా ప్రమిదలు, నూనె, వత్తులు అందజేస్తామని తెలిపారు. ప్రతీ కార్తీక సోమవారం, పౌర్ణమి తిథులలో మొదటి సారిగా సాయంత్రం గోపూజ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.

పాగుంట వెంకన్నను దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ

పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

6

కృష్ణ-వికారాబాద్ రైల్వేలైన్‌కు.. అడుగులు



- భూ సేకరణకు రూ.438 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం
- 122 కి.మీ. దూరం రూ. 2.196 కోట్ల అంచనా
- దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైల్వే లైన్‌కు లైన్ క్లియర్



కృష్ణ రైల్వే స్టేషన్

నారాయణపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న కృష్ణ - వికారాబాద్ రైల్వేలైన్ ఏ ర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వే గంగా అడుగులు వేస్తున్నాయి. దీంతో నా రాయణపేట, వికారాబాద్ జిల్లాల ప్రజ లలో రైల్వేలైన్‌పై ఆశలు చిగురించాయి. 35 ఏళ్లుగా సర్వేలకే పరిమితమై ఎన్నికల హామీగా మిగిలి ప్రభుత్వాలు, పాలకులు మారుతూ వచ్చారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం గుండా రైల్వేలైన్ కోసం కేంద్ర ప్ర భుత్వంతో పాటు రైల్వే శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం 2024

సంవత్సరానికిగాను రాష్ట్రంలో 5,299 కిలో మీటర్లకు పైగా కొత్త రైల్వేలైను నిర్మాణానికి రూ. 83.543 కోట్లు మంజూరు చేసింది. అందులో కృష్ణ - వికారాబాద్ రైల్వేలైన్ 122 కి.మీ. దూరానికి రూ. 2.196 కోట్ల అంచనా వ్యయంతో నిధులు కేటాయించింది. ఈ మేరకు భూసేకరణ కోసం రూ. 438 కోట్లు కేటాయిస్తూ ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

35 ఏళ్లుగా ఊరిస్తూ..

కర్ణాటక - తెలంగాణ సరిహద్దులో ఉన్న నారాయణపేట మీదుగా 35 ఏళ్ల క్రితం కృష్ణ - వికారాబాద్ రైల్వేలైన్ ఏర్పాటుకు బీజం పడి ఊరిస్తూనే ఉంది. అప్పట్లో మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, అభంగాపూర్, మద్దూర్, కోస్గి, సర్జఖాన్ పేట్ మీదుగా వికారాబాద్ జిల్లాలో దోమ, పరిగి, వికారాబాద్ వరకు 121.70 కి.మీ. రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 610 కోట్లు అవసరమని 2010లో హైదరాబాద్‌లోని ఓ సంస్థ ఏరియల్ సర్వేచేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అప్పటి రైల్వే మంత్రి మమతా బెనర్జీ రైల్వే బడ్జెట్‌లో ప్రస్తావించినప్పటికీ నిధుల కేటాయింపు జరుగలేదు. నాటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల హామీగా ఈ రైల్వేలైన్ మిగిలింది. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హయాంలో రైల్వే శాఖ సహాయ మంత్రిగా మహబూబ్‌నగర్ ఎంపీ మల్లికార్జున్ తొలిసారి సర్వే చేయించారు. కృష్ణ నుంచి వికారాబాద్ వరకు రైల్వేలైన్ కలిపే విధంగా సర్వేను రూపొందించారు. తర్వాత జనతాదళ్ నుంచి ఎం పీగా గెలిచిన జైపాల్ రెడ్డి ప్రయత్నం మేరకు మరోసారి సర్వే చేయించారు. అప్పట్లో రూ. 87 కోట్లు అవసరమని అంచనా వేశారు. నిధు లు మాత్రం కేటాయించలేదు. ఇక 1999 పార్లమెంట్ ఎన్నికల్లో

(మిగతా 6లో..)

కొడంగల్ మీదుగా అలైన్‌మెంట్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం మీదుగా 122 కిలోమీటర్ల దూరంలో కృష్ణ-మక్తల్- నారాయణపేట- దామర గిద్ద- బాలంపేట- దౌల్తాబాద్- కొడంగల్ -పరిగి- వికారాబాద్ మీదుగా 2,196 కోట్ల అంచనా వ్యయంతో స్వల్ప మార్పులు చేర్పులతో కొత్త రైల్వేలైన్ మార్గానికి తుది సర్వే తాజాగా పూర్తి చేశారు. భూసేకరణ, సాంకేతిక, ఆర్థిక అం శాలపై అధికారులు స మగ్ర ప్రాజెక్టు డీపీఆర్‌ను సిద్ధం చేసి రైల్వే బో ర్డుకు అందించారు. రైల్వేలైన్ నిర్మాణ వ్యయాన్ని వం ద శాతం కేంద్ర ప్రభుత్వమే భ రించాలని సీఎం రేవం త్‌రెడ్డి గత ఏడాది 2024 జనవరి 31న కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. అయితే హైదరాబాద్ నుంచి గోవాలోని మడ్‌గావ్ రైల్వే స్టేషన్‌కు జడ్చర్ల, గద్వాల, డోన్, గుంతకల్, బళ్లారి, హుబ్లీ మీదుగా రైళ్లు వెళుతున్నాయి. కృష్ణ మండలం తె లంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉండగా కర్ణా టకలోని జంక్షన్ రాయిచూరుకు 25 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వికారాబాద్ కృష్ణ ప్రతిపాదిత రైలు మార్గం కార్యరూపం దాల్చితే హుబ్లీ, గోవాలోని మడ్‌గావ్‌కు 40 కిలోమీటర్ల వరకు దూరం దగ్గే అవకాశం ఉంటుంది. తాండూరు సిమెంటు పరిశ్రమల నుంచి సి మెంటు రవాణాకు సులభం అవుతుంది. గుం తకల్ మార్గంలో ట్రాక్ రద్దీగా ఉంటుంది. అదనపు రైళ్లు ప్రవేశపెట్టడం కష్టం. ఈ రైల్వే లైన్‌తో మేలు జరుగుతుంది.

కల్యాణం.. కమనీయం

వేదమంత్రాల సాక్షిగా ఏకమైన 111 జంటలు



వధూవరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

- వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో అచ్చంపేటలో ఘనంగా వివాహ మహోత్సవం
- హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు జడ్జి మాధవీలత

నాగర్‌కర్నూల్/అచ్చంపేటటౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అటవీ ప్రాంతంలో కేవలం కుటుంబ సభ్యుల మధ్య సాంప్రదాయబద్ధంగా వివాహ వేడుకలను జరుపుకునే ఆదిమ జాతి చెంచులు ఆదివారం మైదాన ప్రాంతాల ప్రజలతో మమేకమై వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ అరుదైన వేడుక నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట సమీపంలోని ఒక కల్యాణ మండపంలో ఆవిష్కృతమైంది. ఈ మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు జడ్జి మాధవీలతతో పాటు కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లాలో దాదాపు 11వేల చెంచు జనాభా ఉండగా అనేక కారణాలతో వివాహ బంధానికి దూరమైన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని వారికి అవగాహన కల్పించిన వనవాసీ కల్యాణ పరిషత్ వేదికను ఏర్పాటు చేసింది. ఈ మహోత్సవంలో 111మంది చెంచు జంటలు ఏకం కాగా చెంచుల వివాహ సంస్కృతి, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలు పెళ్లి సందర్భంగా ఎలా ఉంటాయనే అంశాన్ని పట్టణ వాసులు తెలుసుకునే అవకాశం ఏర్పడింది.

గవర్నర్‌కు ఘన స్వాగతం..

నల్లమలలో చెంచులు వారి జీవన స్థితిగతుల పట్ల ప్రత్యేక అవగాహన ఉన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివాసీల ఆహ్వానాన్ని అందుకుని వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా భావోద్వేగంతో ప్రసంగించిన ఆయన కులాలు, మతాలు అనే సందిగ్ధత లేకుండా రైలు పట్టాల్లా అన్ని వర్గాలు కలిసి ప్రయాణించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ఆదివాసీలకు ఎలాంటి కష్టమొచ్చినా అండగా ఉంటానని భరోసానిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందించే సంక్షేమ పథకాలు వారి గడపకు చేరాలన్నారు. మరోసారి నల్లమల ప్రాంతాన్ని సందర్శించి చెంచుల సంక్షేమం, వారి బాగోగుల గురించి ప్రత్యేకంగా సమీక్షిస్తానని భరోసానిచ్చారు.



నాగర్‌కర్నూల్ పట్టణంలో పట్టుబడిన గంజాయి

గంజాయి ముఠా గుట్టురట్టు

- 8మంది అరెస్టు, 7ఫోన్లు స్వాధీనం
- 735 గ్రాముల గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్

7

ఇసుక మాఫియా చేతిలో దుందుభీ బందీ



మొల్గర, ఉప్పునుంతల మధ్య ఉన్న వాగులో నిల్వ చేసిన ఇసుక

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ సెంటర్స్ అసోసియేషన్

నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 130.00
హోల్ సేల్	: 139.00
డ్రెస్డ్	: 234.00
స్కిన్ లెస్	: 251.00

అదృష్టజాతకులెవరో?

మద్యం దుకాణాలకు నేడే లక్కీడిప్

- కలెక్టరేట్‌లలో ఏర్పాట్లు
- ఉమ్మడి జిల్లాలో 227 మద్యం దుకాణాలకు 5,524 దరఖాస్తులు
- ప్రభుత్వానికి రూ.165.72 కోట్ల ఆదాయం
- దుకాణం వస్తే అక్కడికక్కడే లైసెన్స్ ఫీజులో 1/6వ వంతు చెల్లించాలి



మహబూబ్‌నగర్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలకు నేడు లక్కీడిప్ నిర్వహించనున్నారు. లక్కీడిప్‌లో దుకాణాలను దక్కించుకునే అదృష్టజాతకులెవరో తేలనుంది. నెల రోజులపాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ టెండర్లు నిర్వహించింది. ఈసారి టెండర్లు వేసేందుకు వ్యాపారుల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో ప్రభుత్వం గడువు ముగిసిన తరువాత మరో 5 రోజులపాటు పొడిగించింది. అయినా గతంతో పోలిస్తే చాలావరకు టెండర్లు తగ్గాయి. ఉమ్మడి పాలమూరులోని 227 మద్యం దుకాణాలకుగాను 5,524 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రూ.165.72 కోట్ల ఆదాయం సమకూరింది.

కలెక్టరేట్‌లలో లక్కీడిప్

సోమవారం అన్ని జిల్లాల కలెక్టరేట్ సమీకృత భవనాల్లో కలెక్టర్‌ల ఆధ్వర్యంలో లక్కీడిప్ నిర్వహించనున్నారు. వ్యాపారుల సమక్షంలోనే లక్కీడిప్ తీస్తారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు మాత్రం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో, మిగతా అన్ని జిల్లాలకు ఆయా జిల్లాల కలెక్టరేట్‌లలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దుకాణాలు వచ్చిన వారు ఆయా ప్రాంతంలోని లైసెన్స్ ఫీజులో 1/6వ వంతు అక్కడే చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ నగరంలో ఏడాదికి రూ.65 లక్షల లైసెన్స్ ఫీ జుగా ఉండగా.. వీరు రూ.10.33 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసిన వాళ్లు లక్కీడిప్‌కు కచ్చితంగా హాజరుకావాలి. వారు రాని పక్షంలో సంబంధిత దరఖాస్తుదారుడి చేత ధ్రువీకరణ పత్రం తేవాలి.

జిల్లాల వారీగా దరఖాస్తులు ఇలా..

మహబూబ్‌నగర్ జిల్లాలో 56 దుకాణాలుండగా 1,634 దరఖాస్తులు వచ్చాయి. నారాయణపేట జిల్లాలో 36 దుకాణాలకు 853, నాగర్‌కర్నూల్‌లో 67 దుకాణాలకు 1,596, వనపర్తిలో 36 దుకాణాలకు 757, గద్వాలలో 34 దుకాణాలకు 774 దరఖాస్తులు వచ్చాయి. అన్ని జిల్లాల్లో లక్కీడిప్ కోసం ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.



మరమ్మతుకు నోచుకోని బయోకెమిస్ట్రీ మిషన్

టీ హబ్‌కు జబ్బు..!

- మరమ్మతుకు నోచుకోని ర్యాండాక్స్ బయో కెమిస్ట్రీ మిషన్
- పలు రకాల వైద్య పరీక్షలకు బ్రేక్
- టీ హబ్‌కు ప్రతీ రోజు 2 వేల దాకా వస్తున్న శ్యాంపిళ్లు
- నాగర్‌కర్నూల్‌కు పంపిస్తున్న టెక్నీషియన్లు
- దసరా నుంచి పలు రకాల వైద్య పరీక్షలకు అంతరాయం

వనపర్తి వైద్యవిభాగం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ డయాగ్నోస్టిక్ సేవలు అనేది ప్రజలకు నాణ్యమైన రోగ నిర్ధారణ పరీక్షలు అందించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన బృహత్తర కార్యక్రమం. దీనినే టీ హబ్ అని అంటున్నాం. ఇక్కడ రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలతో పాటు ఎక్స్-రే, సీటీ స్కాన్, యూఎస్‌జీ వంటి పలు రకాల వైద్య పరీక్షలు చేసి రోగులకు ఆర్థిక భారం లేకుండా చూస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఉన్న టీ-హబ్‌కు జబ్బు చేసింది. టీ-హబ్‌లో ఉన్న ర్యాండాక్స్ బయో కెమిస్ట్రీ మిషన్ మరమ్మతులకు గురి కావడంతో వైద్య పరీక్షల సేవలకు అంతరాయం ఏర్పడింది. బయో కెమిస్ట్రీ మిషన్ మరమ్మతులకు గురి కావడంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి సేకరిస్తున్న రక్త నమూనాలను నాగర్‌కర్నూల్ టీ హబ్‌కు పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. మిషన్ రిపేర్ కావడం వల్ల రోగులకు ఆర్థిక భారం తప్పడం లేదు.

రోజుకు వందల్లో రక్త నమూనాలు ..

వనపర్తి జిల్లా కేంద్రంలోని టీ-హబ్‌కు జిల్లాలోని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, బస్తీ దవఖానలు, జిల్లా జనరల్ ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాల నుంచి రోగుల నుంచి రక్త, మూత్ర నమూనాలు సేకరించి టీ-హబ్‌కు పంపించి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తుంటారు. ఇలా ప్రతీ రోజు టీ- హబ్‌కు దాదాపు 1,500 నుంచి 2 వేల వరకు నమూనాలు వస్తుంటాయి. బయో కెమిస్ట్రీ యంత్రం నోచుకోకపోడంతో ఈనెల 2వ తేదీ నుంచి పలు రకాల వైద్య పరీక్షలు నిలిచిపోయాయి. దీంతో జిల్లా నలుమూలల నుంచి వస్తున్న నమూనాలను నాగర్‌కర్నూల్ టీ-హబ్‌కు పంపించి పరీక్షలు జరిపిస్తున్నారు. పక్క జిల్లాకు పంపించి రిపోర్ట్ తెప్పించే క్రమంలో ఆలస్యం అవుతోంది. దీంతో గర్భిణులకు ప్రసవ సమయంలో తీవ్ర ఆటంకం కలిగే పరిస్థితి ఏర్పడింది.



వనపర్తి పట్టణంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రం

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం



టీ హబ్‌లోని బయో కెమిస్ట్రీ మిషన్ రిపేర్ కావడంతో రోగ నిర్ధారణ పరీక్షలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేశాం. టీ హబ్‌కు వస్తున్న శ్యాంపిల్స్‌ను పక్క జిల్లా నాగర్ కర్నూల్‌కు పంపించి రిపోర్టులు తెప్పిస్తున్నాం. బయో కెమిస్ట్రీ మిషన్ రిపేర్ కావడంతో కంపెనీ టెక్నీషన్లకు సమాచారం ఇచ్చాం. కంపెనీ వాళ్లు వచ్చి చూశారు. త్వరలోనే మిషన్ రిపేర్ చేయించి మళ్లీ అందుబాటులోకి తీసుకొస్తాం.

- డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, వనపర్తి

కాంచన గుహకు బంగారు కాంతులు

- భక్తిశ్రద్ధలతో కురుమూర్తి స్వామి అలంకారోత్సవం
- ఆత్మకూరు ఎస్‌బీఐ నుంచి ఆభరణాల తరలింపు
- అమరచింత పట్టు వస్త్రాలను మోసిన మంత్రి, ఎమ్మెల్యే
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



ఆభరణాలను అలంకరించిన అనంతరం స్వామివారు..



ఆభరణాల పెట్టెతో గాడి వంశస్తుడు శేషాచారి, చిత్రంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఉత్కంఠగా సాగిన మహబూబ్‌నగర్ క్లబ్ ఎన్నికలు

- ఓటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- పోలైన ఓట్లు 1,169

6

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- ఎనిమిది గంటలపాటు సాగిన ధర్నా
- పలు పార్టీల నాయకుల సంఘీభావం

6

నకిలీ మందుల నిల్వలపై విచారణ చేయాలి

7

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259

నాగర్‌కర్నూల్ : 9985410905

వనపర్తి : 9985403242

గద్వాల : 9985403238

నారాయణపేట : 9985411463

మరిన్ని వివరాలకు సంప్రదించండి

9985411365

WALK-IN INTERVIEW

రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక దారుఢ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

2022 to 2025 PASSED OUT CANDIDATES

Job Title	Qualification		Stipend (P.M)
Trainee Helper	S.S.C , Inter / ITI (Fitter, Electrical, Diesel Mechanic)	Age 21 - 25 years	Rs. 15,000/-
Trainee Supervisor/ Graduate Apprentice	B.Sc (Chemistry) మొదటి 2 సంవత్సరములు అన్ని సబ్జెక్టులు పాసై 3వ సంవత్సరంలో సబ్జెక్టులు మిగిలిన వారు కూడా అర్హులు.		Rs. 18,000/-
	B.Pharmacy B.Tech (Chemical/Mechanical/ Instrumentation/EIE/EEE) మొదటి 3 సంవత్సరములు అన్ని సబ్జెక్టులు పాసై 4వ సంవత్సరంలో సబ్జెక్టులు మిగిలిన వారు కూడా అర్హులు.		Rs. 20,000/-
	M.Sc (Organic Chemistry/ Analytical Chemistry /Micro Biology)		Rs. 22,000/-
	M.Pharmacy (Pharmaceutical Chemistry/ Analysis/QA/RA)		Rs. 24,000/-

పై అర్హతలు గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్టులలో పనిచేయవలసియుండును.

28-10-2025 — SWAMI VIVEKANANDA DEGREE & PG COLLEGE, Beside BIP Complex, PR Colony, MAHABOOB NAGAR

Interview Time : 9:00 am to 12:00 noon

సదుపాయములు: 1.బ్యాచ్‌లర్స్‌కు (పురుషులు) ఉచిత వసతి 2.ఉచిత యూనిఫాం 3.అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును 4.భోజన ఖర్చులో రాయితి

Issued by : SSM Manpower Services

Cyberhills Colony, PJR Nagar, Gachibowli, Hyderabad, Telangana.

Contact : 08694-257001

యాప్‌తో సంబంధం లేకుండా
పత్తి కొనుగోలు చేయాలి

» తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ద్వారా ప్రభుత్వం పత్తిని కొనుగోలు చేయాలంటే రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలనే నిబంధన పెట్టడం సరైంది కాదన్నారు. జిల్లాలో ప్రతీ రైతుకు స్మార్ట్‌ఫోన్ లేదని, ఉన్నా దానిపై అవగాహన లేదన్నారు. యాప్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు పత్తికి రూ.10,075 చెల్లించి, కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజుగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, నాయకులు రమణారెడ్డి, కాశీం, జగపతిగౌడ్, ఆది రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

మైసమ్మ దేవతకు పూజలు



నాయినోనిపల్లి మైసమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామ శివారులో మైసమ్మ దేవతకు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ ఆదివారం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి జిల్లాల నలుమూలల నుంచి కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మైసమ్మ దేవతను దర్శించుకున్నారు. ఆలయానికి లక్షా 15వేల 519 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో రామేశ్వర్‌శర్మ, ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

» పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



కొండనాగుల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

బల్మూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మరుపురాని రోజులను గుర్తించుకోవడంలోనే ఎంతో ఆనందం ఉంటుందని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన 1987-88వ సంవత్సరపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల కోసం పూర్వ విద్యార్థి గౌరీశంకర్ పాఠశాలకు 40కంప్యూటర్లను వితరణ చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి విష్ణుమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు మశన్న, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, మైలారం సునీల్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

» ఎనిమిది గంటలపాటు సాగిన ధర్నా

» పలు పార్టీల నాయకుల సంఘీభావం



మృతదేహంతో ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు

గోపాల్‌పేట, (ఏదుల) అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏదుల రిజ్వాయర్ పనులు చేస్తున్న కేఎస్‌ఆర్ కంపనీ సూపర్‌వైజర్ శేఖర్ రెడ్డి, సబ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి వేధింపులు తీవ్రమై మండల కేంద్రానికి చెందిన కొమ్ము ఆంజనేయులు(50) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకొని చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో ఆదివారం ఉదయం ఆంజనేయులు మృతదేహంతో ఏదుల మండల కేంద్రం ఏదుల- పెద్దకొత్తపల్లి రహదారిపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, యాదవ సంఘం నాయకులు ధర్నాకు కూర్చున్నారు. ఆంజనేయులుపై అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కేఎస్‌ఆర్ కంపనీ సూపర్‌వైజర్ శేఖర్ రెడ్డి, పదేపదే నీ అంతు చూస్తామని ఫోన్‌లో బెదిరింపులు చేసిన సబ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ధర్నా సమాచారం అందుకున్న ఎస్‌ఐ నరేష్ కుమార్, సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని శాంతిపజేసే ప్రయత్నం చేసినా గ్రామస్థులు వినలేదు. పోలీసులు, గ్రామస్థుల మధ్య చిన్నపాటి తోపులాట జరిగింది. వెంటనే అక్కడికి రేవల్లి, వనపర్తి రూరల్, పాన్‌గల్ ఎస్‌ఐలు వనపర్తి సీఐ కృష్ణ చేరుకొని వారికి నచ్చ జెప్పే ప్రయత్నం చేశారు. శనివారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు. నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారు. ధర్నాకు డీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్, సీపీఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు ఎమ్‌డి. జబ్బార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, లోక్‌నాథ్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి సంఘీభావం తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని ఎనమిది గంటల పాటు రోడ్డుపై మృతదేహాన్ని పెట్టి ధర్నా చేశారు. కేఎస్‌ఆర్ కంపెనీ అధికారులు వచ్చి వారితో గంటకు పైగా చర్చలు జరిపి బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.



అమరచింతలో పట్టు వస్త్రాల ఊరేగింపులో పాల్గొన్న మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే జీఎంఆర్..



కేరళ వాయిద్యాలతో నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

కాంచన గుహకు
బంగారు కాంతులు

» ఆత్మకూరు ఎస్‌బీఐ నుంచి ఆభరణాల తరలింపు

» అమరచింత పట్టు వస్త్రాలను మోసిన మంత్రి, ఎమ్మెల్యే

» వేలాదిగా తరలి వచ్చిన భక్తులు



వేలాది మంది భక్తులతో ఊరేగింపుగా తీసుకువస్తున్న స్వామి వారి ఆభరణాలు

ఆత్మకూరు/అమరచింత/చిన్నచింతకుంట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాంచన గుహ బంగారు కాంతులీడుతోంది. ఉత్సవాలలో భాగంగా ఆభరణాలు, పట్టు వస్త్రాలతో స్వామివారి విగ్రహం దగదగలాడింది. ఆదివారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్‌బీఐ నుంచి స్వామి వారి ఆభరణాల తరలింపు కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామి వారి ఆభరణాల పెట్టెను స్థానిక గాడి వంశ స్వర్ణకారులు తలపై పెట్టుకుని ఆత్మకూరు పురవీధుల గుండా మేళతాళాలు, భజన కీర్తనల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువు కట్టపై ఉన్న ఆలయానికి అభిముఖంగా పూజలు నిర్వహించి వాహనంలో కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా ఊరేగింపు నిర్వహించి అమ్మాపురంలోని సంస్థానాధీశులు ఇంటికి చేర్చారు. అక్కడ ఆభరణాలను శ్రీరామ్ భూపాల్ వంశ స్థులు పూజలు నిర్వహించి దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ, పూజారుల ఆధ్వర్యంలో స్వామి వారికి అలంకరించారు. అదేవిధంగా అమరచింతలో నిష్టతో నేసిన పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు చేసి మార్కండేయ ఆలయం నుంచి భాజా భజంత్రీల మధ్య భక్తులు పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆభరణాల ఊరేగింపుతో కలిసి కురుమూర్తి స్వామి ఆలయానికి చేర్చారు.

భక్తి శ్రద్ధలతో అలంకారోత్సవం

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ సమీపంలో వెలిసిన కురుమూర్తి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి వారి తొలి ఘట్టంగా భావిస్తున్న అలంకారోత్సవ కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆత్మకూరు ఎస్‌బీఐ నుంచి తీసుకువచ్చిన ఆభరణాలు, అమరచింత నేతన్నలు నేసిన పట్టు వస్త్రాలు అర్చకుల నేతృత్వంలో రాత్రి స్వామి వారికి అలంకరించారు. దీంతో స్వామి వారు కాంచన గుహ బంగారు కాంతులీడింది. అనంతరం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన కురుమూర్తి వేంకటేశ్వర స్వామి స్వర్ణాభరణ భూషితుడై భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, బాలల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సీతా దయాకర్‌రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎస్పీ రావుల గిరిధర్, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మదనేశ్వర్‌రెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు గౌడ్, నాయకులు దేవరకొండ లచ్చన్న, ఆయూబ్ ఖాన్, విష్ణు, మేర్వ రాజు, క్యామ భాస్కర్, మహంకాళి గంగాధర్ తదితరులు ఉన్నారు.

అశ్వ వాహన సేవలో స్వామివారు..

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి ఆదివారం రోజు రాత్రి అశ్వ వాహనంపై భక్తులు ఊరేగించారు. స్వామి వారి గర్భగుడి నుంచి మెట్ల దారి గుండా స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవను కింది వరకు ఊరేగించారు. ఇందులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పాగుంట వెంకన్నను దర్శించుకున్న ఎంపీ



పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు, ఆలయ పెద్దలు

కేటీదొడ్డి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపురం గ్రామ సమీపంలోని కొండపై వెలసిన పాగుంట లక్ష్మీవేంకటేశ్వర స్వామిని ఆదివారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో పురేందర్‌కుమార్, అర్చకులు ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీకే అరుణ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందించి పట్టువస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వరరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టన్న, మండల నాయకులు శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, శ్రీపాదరెడ్డి, ఉమిత్యాల కర్రెప్ప, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



సంగాల చెరువులో చేపలను వదులుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గద్వాల పట్టణ సమీపంలోని సంగాల చెరువులో రెండు లక్షల చేప పిల్లలను వదిలారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వందశాతం రాయితీపై మత్స్యకారులకు చేప పిల్లలను సరఫరా చేస్తుందన్నారు. రాష్ట్రంలో కుల వృత్తులను కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో నదులు, సముద్రాల శాతం తక్కువ అని, అయినా ఉన్న నీటి వనరులనే సద్వినియోగం చేసుకుని చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తోంది

» ఆశా కార్యకర్తలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలి

» సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

» ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభలు ప్రారంభం



మహబూబ్‌నగర్‌లో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

పాలమూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ఆశాలు, ఇతర కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తోందని, ఆశా కార్యకర్తలకు కేంద్రం కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ఆరోగ్యశాఖకు 6 శాతం నిధులు కేటాయించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ముందుగా పట్టణంలోని మునిసిపల్ టౌన్‌హాలు నుంచి అశోక్ టాకీసు చౌరస్తా తదితర ఏరియాల్లో ఆశాలు, కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. న్యూటౌన్‌లోని క్రౌన్ ఫంక్షన్ హాలులో మహాసభలు ప్రారంభమయ్యాయి. సభలో భూపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని, ఇండియన్ లేబర్ కౌన్సిల్ ప్రకారం వేతనాలు పెంచాల్సి ఉండగా 11 ఏళ్ల నుంచి ఐఎల్‌సీ సమావేశాలు నిర్వహించలేదన్నారు. వందేళ్ల క్రితం అమల్లోకి వచ్చిన కార్మిక చట్టాలను అధికారంలోకి వచ్చిన మతోన్మాద బీజేపీ మోదీ సర్కారు కఠినంగా అమలు చేస్తోందన్నారు. 29 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి 12 గంటల పనివిధానాన్ని కొనసాగించటం దారుణమైందన్నారు. 11 ఏళ్ల నుంచి కార్మికుల జీతాలు పెంచకుండా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల జీతాలు పెంచుకుంటున్నారని ఎద్దేవ చేశారు. కార్మికుల హక్కుల కోసం ఆశా వర్కర్లు చేస్తున్న పోరాటాల్లో సీఐటీయూ అగ్రభాగాన నిలిచిందన్నారు. 20 ఏళ్ల కిందట ఉన్న రూ. 9900 వేతనాలే నేటికీ ఆశాలకు అమలు చేస్తున్నారన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ రోజుకు 12 గంటలు పని చేసే ఆశాల పనిని గుర్తించకుండా 20వ తేదీ వచ్చిందంటే గర్భిణులు ఎంతమందిని చేర్చారని ఆశాలను ప్రశ్నించడం తప్పా మరో ఆలోచన లేదన్నారు సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జయ, జె.వెంకటేశ్వర్లు, ఆశాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలాదేవి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు కాసు మాధవి, సాధన, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, కిల్లెగోపాల్, ఏ.రాములు, లక్ష్మయ్య, మోహన్, జగన్, టీపీఎస్‌కే జిల్లా కార్యదర్శి వి.కురుమూర్తి, చంద్రకాంత్, వీరాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ-వికారాబాద్
రైల్వే లైన్‌కు అడుగులు

(5వ పేజీ తరువాయి)

మల్లికార్జున్, జైపాల్‌రెడ్డి ఇద్దరూ ఎన్నికల ప్రచార అస్త్రంగా రైల్వేలైనును లేవనెత్తారు. మల్లికార్జున్ గెలిచినా కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి రావడంతో ప్రయత్నం ఫలించలేదు. 1991లో పీవీ నర్సింహారావు మంత్రి మండలిలో మల్లికార్జున్‌కు చోటు లభించడంతో రైల్వేలైన్‌పై ఈ ప్రాంతవాసుల్లో ఆశలు చిగురించినా సర్వేలకే పరిమితమై ఆచరణకు నోచుకోలేదు. 2013లో నారాయణపేటలో కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ సాధన కమిటీ అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకొని కన్వీనర్ సాయిబాబా నేతృత్వంలో కోకన్వీనర్లు రఘువీర్‌యాదవ్, బండి వేణుగోపాల్, సూర్యకాంత్, అబ్దుల్ ఖాదర్ బిచ్చు, డాక్టర్ వై.మల్లికార్జున్ తదితరులు అప్పటి కేంద్ర రైల్వే శాఖ మంత్రి మల్లికార్జున ఖర్గేను కలిసి ఒత్తిడి తీసుకువచ్చారు. 2012, జూలై 7న వికారాబాద్ కృష్ణ రైల్వేలైను సర్వేకోసం రూ. 22,20 లక్షలు నిధులు కూడా మంజూరు కాగా 2013 వరకు సర్వేచేసి భూసేకరణ కోసం మార్కెట్ ధర కనుగుణంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్డీఓ కార్యాలయం నుంచి నివేదికలను రాయిచూర్‌కు చెందిన ఇంజనీయర్ సేకరించి రైల్వేశాఖకు సమర్పించారు. అప్పట్లో మాజీ సీఎం కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి తనయుడు సూర్యప్రకాష్‌రెడ్డి రైల్వే సహాయ మంత్రిగా ఉండగా కర్నూల్‌కు స్థానిక రైల్వే సాధన సమితి సభ్యులు వెళ్లి కలసి వినతిపత్రం సమర్పించి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ రైల్వేలైన్ సర్వేలకే పరిమితమై నిధుల కేటాయింపు కాకపోవడంతో ఈ రైల్వేలైన్ ఎప్పుడు నోచుకుంటుందో అని ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రివర్గం భూసేకరణకు నిధులు కేటాయించి ఒక అడుగు ముందుకు వేసింది. ఈ రైల్వేలైన్‌పై మహబుబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ రైల్వే మంత్రిని కలిసి విన్నవించారు. కేంద్రం ఈ రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో రైలు సౌకర్యం కలుగనుంది.

రైల్వేలైన్‌తో మరింత అభివృద్ధి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వెనుకబడిన నారాయణపేట ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుంది. రైల్వేలైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రులను, సహాయ మంత్రులను కలిసి వినతి పత్రాలను అందించాం. 35 ఏళ్ల కల నేడు నెరవేర్చేలా రైల్వేలైన్‌కు భూసేకరణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన మంత్రి మండలి రూ. 438 కోట్లు మంజూరు చేయడం శుభపరిణామం. ముఖ్యమంత్రికి జిల్లా ప్రజలు రుణపడి ఉంటారు.

\- డా.సాయిబాబా,
రైల్వేలైన్ సాధన సమితి అధ్యక్షులు, నారాయణపేట

ప్రజా సమస్యలే
ఉద్యమాలకు ఊపిరి

» సీనియర్ ప్రాతికేయుడు పాశం యాదగిరి

గద్వాలటౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పాలన వైఫల్యాల వల్ల ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్న ప్రతీ సందర్భంలోనూ ఉద్యమాలు రూపుదిద్దుకుంటాయని సీనియర్ ప్రాతికేయుడు పాశం యాదగిరి అన్నారు. సంక్షోభాలను అధిగమించిన చరిత్ర కూడా ప్రజా ఉద్యమాలకు ఉందన్నారు. ఆదివారం పట్టణంలోని దివంగత రామిరెడ్డి నివాసంలో సీపీఐ (ఎంఎల్) నాయకురాలు సుగుణ 22వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'ప్రజా ఉద్యమాలు- ప్రస్తుత పరిస్థితి- రాజ్యంపాత్ర' అనే అంశంపై ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు. ఉద్యమాలు వెనుకడుగు వేయడం తాత్కాలికమేనని, సంక్షోభాలు, ఒత్తిళ్లను దాటుకుని వెళ్లిన చరిత్ర దీర్ఘకాలిక పోరాటాలకు ఉందన్నారు. ప్రజలకు కష్టాలు ఉన్నంత వరకు ఉద్యమాలు ఉంటాయన్నారు. న్యాయవాది మధుసూదన్‌బాబు, రిటైర్ హెడ్‌మాస్టర్ వెంకటకృష్ణ, చైతన్య మహిళా సంఘం రాష్ట్రం కన్వీనర్ జ్యోతి, టీపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ ప్రభాకర్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్ తమ ప్రసంగాల్లో విద్యార్థి దశ నుంచే పోరుబాట ఎంచుకున్న సుగుణ ప్రజాఉద్యమాల్లో పోషించిన పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో దివంగత సుగుణ తల్లి వేదమ్మ, తమ్ముడు, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు కొండారెడ్డి, సోదరి విజయ, బంధువులు, వివిధ సంఘాల నాయకులు విజయభాస్కర్, గోపాల్, వెంకట్రాములు ఉన్నారు. ఈసందర్భంగా సుగుణ జీవిత చరిత్ర, పోరాటాల గురించి గాయకులు గౌస్, శోభ పాడిన పాటలు సభికులను ఉత్తేజపరిచాయి.

శ్రీశైలానికి స్వల్పంగా పెరిగిన వరద

» కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

గద్వాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఉపాన్ ప్రభావంతో కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర నదికి స్వల్పంగా వరద వస్తున్నది. అలాగే కృష్ణానదికి కూడా స్వల్పవరద నమోదవుతున్నది. శ్రీశైలం ప్రాజెక్టుకు రెండు రోజులతో పోల్చుకుంటే స్వల్పంగా వరద పెరిగింది. ఆదివారం ప్రాజెక్టులోకి 68వేల క్యూసెక్కుల వరద నమోదు అయ్యింది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 62,315 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 195.66 టీఎంసీల నిల్వ ఉంది. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి జూరాలకు 25వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 22,512 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల డ్యామ్‌కు 58వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 55వేల క్యూసెక్కులను శ్రీశైలానికి విడుదల చేస్తున్నారు.

ఉత్కంఠగా సాగిన మహబూబ్‌నగర్ క్లబ్ ఎన్నికలు

» ఓటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీఎమ్మెల్యేలు

» పోలైన ఓట్లు 1,169



కౌంటింగ్ ప్రక్రియలో సిబ్బంది

మహబూబ్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా క్లబ్ ఎన్నికలు ఎన్నడూ లేనంత ఉత్కంఠ భరితంగా ఆదివారం సాగాయి. మొత్తం 2,048 ఓట్లు ఉండగా, 1,169 ఓట్లు పోలయ్యాయి. అభ్య ర్థులు పోటాపోటిగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. మద్దతుకోసం చివరి వరకు విశ్వప్రయత్నా లు చేశారు. పెద్దఎత్తున ఖర్చుకూడా చేశారు. ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జీ.మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కూచకుళ్ల రాజేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎర్రశేఖర్, గురునాథ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఓటు వేశారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ పేపర్లను బండిల్స్‌గా చుట్టి సాయంత్రం 6 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఓట్లు ఎక్కువగా ఉండటంతో బండిల్స్ కట్టి ఓట్ల లెక్కింపు ప్రారంభించేసరికి ఆలస్యమైంది. ముందుగా ఎంసీ మెంబర్ల ఓట్లను లెక్కించారు. ఎంసీ మెంబర్లుగా సతీశ్‌కుమార్, కే. ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, ధ్రువ గెలుపొందారు.

క్రైం కార్నర్

విద్యుత్ షాక్‌తో గ్రామ పంచాయతీ కార్మికుడి మృతి

కోడేరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షాక్‌తో గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు, ఎస్‌ఐ జగదీశ్వర తెలిపిన కథనం ప్రకారం.. ఆదివారం ఆది కర్రెబాలస్వామి (60) గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఉదయం ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర చెత్త, పిచ్చిమొక్కలు తొలగించే క్రమంలో ఎర్త్ వైరుతగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య మశమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎ స్‌ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కింద పడి వ్యక్తి మృతి

వనపర్తి రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు బిల్డింగ్ నుంచి కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి పట్టణ పరిధిలోని మర్రికుంట శివారులోని మెడికల్ కళాశాల వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన తిలక్‌సా నూతన మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు మేస్త్రీగా పని చేస్తున్నాడు. పనుల నిమిత్తం నూతన మెడికల్ కళాశాలపైన చూస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. ప్రమాదంలో తిలక్‌సా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తమ్ముడి కుమారుడు ప్రమోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి తెలియజేశారు.

మహిళకు తీవ్ర రక్తగాయాలు

పెబ్బేరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర రక్తగాయాలైన సంఘటన ఆదివారం పెబ్బేరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చోటు చేసుకుంది. స్థానికులు, ప్రయాణికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేటకు చెందిన కోటకొండ అంజమ్మ జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న తన కుమార్తె లక్ష్మీరేఖ వద్ద ఉంటుంది. హైదరాబాద్‌లో ఉంటున్న ఆమె అన్న అశోక్ దగ్గరికి వెళ్లేందుకు గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో అయిజ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో పెబ్బేరు బస్టాండ్‌కు చేరుకుంది. బ స్సు నిలిపిన వెంటనే బస్సు వెనుకాల మహిళ మూత్ర విజర్జన చేస్తుంది. ఈ క్రమంలో రివర్స్‌లో వచ్చిన బస్సు వెనుక టైర్ కింద ఆమె రెండు కాళ్లు పడి నుజ్జునుజ్జయ్యాయి. గమనించిన స్థానికులు, ప్రయాణికులు కేకలు వేయడంతో డ్రైవర్ అప్రమత్తతతో బస్సును నిలిపివేశాడు. క్షతగాత్రురాలిని 108 అంబులె న్స్ సిబ్బంది ఆమెను వనపర్తి ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచ న మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ప్రమా దంపై క్షతగాత్రురాలు కుమార్తె లక్ష్మీరేఖ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

జడ్చర్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : గంజాయి అమ్ముతున్న నలుగురిని మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 240 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయంగా తెలిసిన సమాచారం మేరకు.. జడ్చర్ల మండలం మాచారం గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం గంజాయి విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం అందుకు న్న సీఐ కమలాకర్ నేతృత్వంలోని బృందం మెరుపుదాడి నిర్వహించి పట్టుకు న్నారు. బీహార్ చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు మహబూబ్‌నగర్ చెందిన వ్య క్తిని, జడ్చర్ల మండలం మాచారం గ్రామానికి చెందిన మరో వ్యక్తిని అదుపులో కి తీసుకున్నారు. ఈ అంశంపై సీఐను వివరణ కోరగా పూర్తి వివరాలను సో మవారం వెల్లడిస్తామని చెప్పారు.

బంగారు దుకాణంలో చోరీ

మరికల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ఉన్న గణేష్ బంగారు దుకాణంలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం షట్టర్ తాళాలను యంత్రాలతో కట్ చేసిన దుండగులు దుకాణంలోని మరో తలుపు లాక్‌ను కట్ చేసి లోపలికి చొరబడ్డారు. ఆభరణాలు ఉన్న లాకర్లను యంత్రంతో కట్ చేయగా అది తెరుచుకోలేదు. దుకాణంలో ఉన్న సీసీ కెమెరాతో పాటు, బాక్స్‌ను ఎత్తుకెళ్లారు. దుకాణం యజమాని విజయ్‌కుమార్ ఆదివారం దుకాణాన్ని పరిశీలించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాము తెలిపారు.

ఇసుకు ట్రాక్టర్ పట్టివేత

కోస్గి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి నారాయణపేట జిల్లా కోస్గి మండల పరిధిలోని ముశ్రీఫా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం అందడంతో స్థానిక పోలీసులు వాగు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను లోడ్ చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముశ్రీఫా గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని తుంటి మొగులప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కానిస్టేబుల్‌పై మహిళా హెచ్‌ఎం ఫిర్యాదు

రేవల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక పోలీస్ అధికారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసు అధికారి అడిగిన వివరాలు, సంబంధిత పత్రాలు ఇవ్వలేదని పోలీసు అధికారి, ప్రధానోపాధ్యాయురాలి మధ్య గొడవ జరగడంతో ఆ ప్రత్యేక పోలీసు అధికారి రేవల్లి మండల పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి మహిళ కానిస్టేబుల్‌ను పాఠశాల వద్దకు తీసుకొచ్చారు. మళ్లీ అక్కడ వారి ఇద్దరి మధ్య గొడవ చోటుచేసుకోగా.. ప్రత్యేక పోలీస్ అధికారి మహిళ ప్రధానోపాధ్యాయురాలిపై చేయి చేసుకున్నాడని ప్రధానోపాధ్యాయురాలు స్థానిక పోలీసు స్టేషన్‌లో ప్రత్యేక పోలీసు అధికారిపై ఫిర్యాదు చేసింది. అదేవిధంగా ప్రధానోపాధ్యాయురాలిపై పోలీసు అధికారి ఫిర్యాదు చేశాడు. ఆదివారం వీరి పంచాయితీ డీఎస్పీ ఆఫీసుకు చేరింది. ఈ విషయంపై 'ఆంధ్రజ్యోతి' డీఎస్పీ వెంకటేశ్వర్లును వివరాణ కోరగా... ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక పోలీస్ అధికారిపై ఫిర్యాదు చేసిందని ఆ పోలీసుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

నకిలీ మందులపై విచారణ చేయాలి



నకిలీ మందుల నిల్వలు

అయిజ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం, పులికల్ గ్రామంలో వెలుగు చూసిన నకిలీ బయో మందుల నిల్వలు అయిజలోని పలు పురుగుమందుల విక్రయ దుకాణాలలో ఉన్నట్లు పలువురు రైతులు తెలిపారు. ఈ మధ్య కాలంలోనే ఒక్కో దుకాణానికి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు అరువు(ఉద్దెర)కింద ఉంచినట్లు తెలిసింది. అధికారులు దాడులు చేస్తే దాదాపు రూ.3కోట్ల విలువైన నకిలీ మందులు దొరికే అవకాశం ఉందంటున్నారు. ఈయనకు సంబంధించి లావాదేవీలు నడిపిన దుకాణాలు, యజమానులపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటే రైతులకు మేలుచేసిన వారు అవుతారని రైతులు పేర్కొంటున్నారు.

ఆ దిశగా విచారణ జరుపుతాం

జరిగిన లావాదేవీలపై విచారణ చేస్తాం. ఈయనతో సంబంధాలు కలిగిన వారిని విచారిస్తాము. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే కేసు నమోదు చేస్తాం.

- టాటాబాబు, శాంతినగర్ సీఐ

నాలుగేళ్లలో ఎనిమిది చిరుతలు మృతి

- నారాయణపేట జిల్లాలో కలకలం
- జిల్లాలో 2.33 లక్షల హెక్టార్లలో అడవులు
- జంతువుల కదలికల కోసం సీసీ కెమెరాలతో నిఘా



మద్దూర్ మండలం మోమినాపూర్ శివారులో మృత్యువాత పడ్డ చిరుతను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు (ఫైల్)

నారాయణపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా చిరుత పులులు ఈ మధ్యకాలంలో మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా నారాయణపేట మండలం పేరపళ్ల గ్రామ గుట్టల ప్రాంతంలో మృతి చెందిన చిరుతపులి మృతదేహం లభ్యమైంది. అనారోగ్యంతో మృతి చెందిందా, లేక మరే ఇతర కారణాలతో మృతి చెందిందా అనే అంశంపై అటవీశాఖ అధికారులు ఆరా తీస్తున్నా రు. ఇంకోవైపు చిరుతలు పశువులు, మేకలు, గొర్రెలపై దాడి చేసి చంపేస్తుండడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది.

నాలుగేళ్లలో ఎనిమిది చిరుతలు మృతి

జిల్లా వ్యాప్తంగా నాలుగేళ్లలో ఎనిమిది చిరుత పులులు మృతి చెందాయి. తాజాగా నారాయణపేట మండలం పేరపళ్ల గుట్టల ప్రాంతంలో మృతి చెందిన నాలుగేళ్ల వయస్సు ఉన్న చిరుతపులి మృతదేహం లభ్యమైంది. చిరుత మృతదేహనికి పశు వైద్యులు అటవీశాఖ అధికారుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కాల్చి వేశారు. అయితే, మృతి చెందిన చిరుతపులికి ఎలాంటి గాయాలు లేకపోవడంతో పాటు గోర్లు, దంతాలు, కళ్లు అలాగే ఉండడంతో అనారోగ్యంతో మృతిచెంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. మద్దూర్ మండలం జాదురావుపల్లిలో ఒకటి, దుప్పటిఘట్ ఏరియాలో వేసవి దాహార్తితో మరొకటి, నందిపాడులో ఒక చిరుత, మోమినాపూర్‌లో పదినెల ల చిరుత మృతి చెందింది. ఇలా నాలుగు చిరుతలు మద్దూర్ మండలంలోనే మృతి చెందాయి. మోమినాపూర్‌లో దగ్గర మృత్యువాత పడ్డ చిరుతపై మరో చిరుత దాడి చేయడంతో ఘర్షణలో గొంతు దగ్గర గాయమై మృతి చెందినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దామరగిద్ద మండలం కంసాన్‌పల్లి శివారులో ఒకటి, ఉడ్మల్‌గిద్ద శివారు గుట్ట రాళ్ల మధ్య ఇరుక్కుపోయి ఒక చిరుత మృతి చెందింది. నారాయణపేట మండలం భైరంకొండ శివారులో విద్యుత్ కంచె తీగ తగిలి షాక్‌తో ఒక చిరుత మృతి చెందగా రైతు దానిని కాల్చివేశాడు. ఈ విషయం అప్పట్లో వెలుగు చూడడంతో అటవీశాఖ అధికారి ఫిర్యాదుతో కేసు నమోదైంది.

జిల్లా వ్యాప్తంగా 2.33 లక్షల హెక్టార్లలో అడవులు.. 15 సీసీ కెమెరాల ఏర్పాటు

జిల్లా వ్యాప్తంగా 2.33 లక్షల హెక్టార్లలో అడవులు ఉన్నాయి. మినాస్‌పూర్, కోటకొండ రిజర్వ్ ఫారెస్టు బ్లాకులు ఉన్నాయి. అడవుల్లో జంతు సంరక్షణకు అశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో జంతువుల సంఖ్య తగ్గిపోతున్నాయి. అడవుల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ మధ్య ఎక్లాస్‌పూర్ ఏకో పార్కు వద్ద చిరుత సంచరించినట్లు సీసీ పుటేజీలో రికార్డు అయింది. అటవీ ప్రాంతాలు, గుట్టల్లో దట్టమైన అటవీ పరిసర ప్రాంతాల్లో మేతల కోసం వేళ్లే పశువులు, మేకలు, గొర్రెలపై చిరుతలు దాడి చేస్తుండడంతో పశుసంపదపై వేటు పడుతోందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ అడవులతో పాటు కర్ణాటకలోని పుట్‌పాక్, గుర్మిట్‌కల్ తదితర అటవీ ప్రాంతాల్లో చిరుతలు సంచరిస్తుంటాయి. ఎక్లాస్‌పూర్, కోటకొండ, మద్దూర్, లక్ష్మీపూర్, కొల్లంపల్లి అడవుల్లోను చిరుత సంచరిస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. దామరగిద్ద మండలం బాపన్‌పల్లి, ధన్వాడ మండలం కిష్టాపూర్, కొండాపూర్, మందిపల్లి తండా, రాంకిష్టయ్యపల్లి, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తు వ్యవసాయ పొలాల వద్ద కట్టేసిన పశువులపై దాడి చేసి చంపేస్తున్నాయి. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో ఐదు చిరుత పులులు, నాలుగు చిన్న చిరుత పిల్లలు సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే గతంలో ధన్వాడ మండలం రాకొండ శివారులో చిరుత కోసం అటవీశాఖ అధికారులు బోను ఏర్పాటు చేయగా అందులో అది చిక్కడంతో అటవీ ప్రాంతానికి ఓ చిరుతను తరలించేలా చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో 15 చిరుత పులులు సంచారం

జిల్లాలోని అటవీ ప్రాంతా ల్లో 15 చిరుత పులులు సంచరిస్తున్నట్లు అంచనా వేస్తున్నాం. మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి, కోట కొండ, ఎక్లాస్‌పూర్, కర్ణాటక సరిహద్దు తదితర అట వీ ప్రాంతాల్లో చిరుత పులులు పెద్దవి 11, చిన్నవి 4 ఉన్నట్లు అంచనా వేస్తున్నాం. వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాం. రైతులు తమ పశువులను పొలాల వద్ద కాకుండా ఇంటి వద్ద కట్టుకోవాలి. ఒంటరిగా రాత్రివేళల్లో పొలాలు, గుట్టల ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలి. పులులు కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం అందిస్తే బోన్లు ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకుంటాం. ఇప్పటికే జిల్లాలో పలు అటవీ ప్రాంతాల్లో బోన్లు ఏర్పాటు చేశాం. మినాస్‌పూర్, గోకఫస్లాబాద్ రేంజ్‌లలో జిల్లా అటవీశాఖ అధికారి కేపీవీఎస్ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది జంతువుల దప్పిక తీర్చేందుకు సాసర్ పిట్స్ ఏర్పాటు చేశాం. జంతువుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.



- కమాలొద్దీన్, నారాయణపేట ఫారెస్ట్ అసిస్టెంట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్‌వో)

ఇసుక మాఫియా చేతిలో దుందుభీ బందీ

- రోజుకు వంద టిప్పర్లలో ఇసుక అక్రమ రవాణా
- రెవెన్యూ, పోలీసుల కనుసన్నల్లో నడుస్తున్న వ్యవహారం
- వంగూరు మండలం ఉల్పర, రామగిరి, పోతిరెడ్డిపల్లి వద్ద అనధికారికంగా ఇసుక రీచ్‌లు



మొల్గర, ఉప్పునుంతల మధ్య ఉన్న వాగు వద్ద ఎక్స్‌కవేటర్‌తో ఇసుకను ట్రాక్టర్లలో నింపుతున్న దృశ్యం



మొల్గర, ఉప్పునుంతల మధ్య ఉన్న వాగులో ఇసుక

నాగర్‌కర్నూల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేట నియోజకవర్గంలో ఇసుక మాఫియా విజృంభిస్తోంది. అక్కడ ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్న ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారికి రాజకీయ, ఆర్థిక పలుకుబడికి రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కూడా దాసోహం కావడంతో ఇసుక అక్రమ రవాణా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. దుందుభీ నది ప్రవహిస్తున్న ప్రాంతాల్లో గ్రామస్థుల మధ్య కూడా విభేదాలు సృష్టించి అందిన కాడికి దోచుకునే పరిస్థితి ఉత్పన్నం కావడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దుందుభీ పరివాహక ప్రాంతాల్లో విశేషమేమిటంటే ఇసుక అక్రమ రవాణా విషయంలో గతంలో పరస్పరంగా విమర్శలు సంధించుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కూడా నోరు మెదపకపోవడం ఆశ్చర్యకరమైన పరిణామంగా మారింది. తహసీల్దార్ కార్యాలయాలు కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో కూడా అనేక ఫిర్యాదులు అందినా కనీస స్పందన లేకపోవడంతో దుందుభీ నదిలో ఇసుకపై వ్యవహారం తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా మారింది. అనుమతుల పేరిట దుందుభీని కొల్లగొడుతున్న ఇసుక మాఫియా సీఎం తరఫు బంధువులను కూడా బద్నాం చేయడం ఆసక్తికర పరిణామంగా మారింది. దుందుభీ నుంచి అక్రమంగా ఇసుక రవాణా వ్యవహారం బహిరంగ రహస్యంగా మారి రెవెన్యూ, పోలీసులకు కాసుల వర్షం కురిసిస్తున్న ఉన్నతాధికారులు కూడా నోరు మెదపకపోవడం దుందుభీ నది పరివాహక ప్రాంత ప్రజల్లో హాస్యాస్పదంగా మారింది. ఉన్నతాధికారులు తలచుకుంటే అక్రమ రవాణాను అడ్డుకోవడం అసాధ్యమా అనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతుంది. దుందుభీ నుంచి ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు ఇంకిపోతాయని అనేక సందర్భాల్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు కలెక్టర్, ఎస్పీ తదితర జిల్లా అధికారులు ప్రజలు ఫిర్యాదు చేసిన ప్రాంతాలకు కూడా వెళ్లకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఉల్పర, పోతిరెడ్డిపల్లి, రామగిరి ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లను అక్రమంగా ఏర్పాటు చేసి రోజుకు వంద టిప్పర్ల ఇసుకను హైదరాబాద్‌కు తరలించడం వెనక పెద్ద తలకాయలు ఉన్నాయని తెలుస్తోంది. అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్, ఉప్పునుంతల మండలాల్లో సీఎం బంధువులమంటూ పేర్కొని అధికారులకు మామూళ్లు ఇవ్వడం తమ ఇసుక మాఫియా సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్న అధికారపార్టీ నేతలు ఆ ప్రాంతాలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకున్నారు. నది పరివాహక ప్రాంతం నుంచి ట్రాక్టర్లల్లో ఇసుక నింపి తమ డంప్‌లకు తెచ్చుకోవడం ద్వారా వారికి తృణమో పణమో అప్పజేప్తూ గ్రామస్థులను గుప్పిట్లో పెట్టుకున్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మా భూములు పోయాయి. మేము ఇసుక కాంట్రాక్టర్లకు ట్రాక్టర్ల ద్వారా వారికి సహకరిస్తూ రోజుకు వెయ్యి రూపాయలు సంపాదిస్తున్నామంటూ చెప్తున్న గ్రామస్థులను ఇసుకాసురులు అక్కడ వెళ్లి ఇసుక అక్రమ రవాణాను వ్యతిరేకించే శక్తులపై ఉసిగొల్పుతున్నారు. ఉల్పర, రామగిరి నుంచి రోజుకు వంద టిప్పర్లలో ఇసుక అక్రమంగా అచ్చంపేట, హైదరాబాద్‌కు తరలి వెళ్తుండడంతో రహదారులన్నీ కూడా ధ్వంసమయ్యాయి. దుందుభీ పరివాహక ప్రాంతాల ప్రజలు అక్కడ ఉన్న రహదారులపై అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉత్పన్నం కావడం గమనార్హం.

గంజాయి ముఠా గుట్టురట్టు

- 8 మంది అరెస్టు, 7 ఫోన్లు స్వాధీనం
- 735 గ్రాముల గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్



విలేకర్ల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టిన దృశ్యం

నాగర్‌కర్నూల్ క్రైం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : గంజాయి విక్రయించే ముఠా గుట్టురట్టయింది. నాగర్‌కర్నూల్ జిల్లా జిల్లా కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురిని, కొనుగోలు చేస్తున్న మరో నలుగురికి అరెస్టు చేసినట్లు డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో హౌసింగ్‌బోర్డు కాలనీలోని చైతన్య లాడ్జీలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలియడంతో వారిపై స్థానిక ఎస్‌ఐ గోవర్ధన్ ఆధ్వర్యంలో పోలీస్ బృందం దాడి చేసి పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. గంజా విక్రయిస్తున్న ముఠా నాగర్‌కర్నూల్ పట్టణం లోని ఈదమ్మగుడి ప్రాంతానికి చెందిన బొందల రేణుకుమార్, ఈశ్వర్ కాలనీకి చెందిన మైలగాని సందీప్, అరకు విశ్వాస్, అచ్చంపేట మండలం హాజీపూర్‌కు చెందిన ఎడ్ల వంశీలను పట్టుకున్నట్లు తెలిపారు. వీరంతా నాగర్‌కర్నూల్ పట్టణంలో ఒక లాడ్జీలో రూము అద్దెకు తీసు కున్నారు. హైదరాబాద్‌లోని దూల్‌పేటకు చెందిన ఆకాశ్‌సింగ్ దగ్గర గంజాయి కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని దళిత వాడకు చెందిన కొత్త వెంకటేష్, కొత్త మనోజ్ కుమార్, తాడూరు మండల పరిధిలో గల గుంతకోడూరుకు చెందిన ఉడతల ఆదికృష్ణగౌడ్, గొల్ల పరమేశ్‌లు లాడ్జీలో గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చి పోలీసులకు పట్టుబడినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి 735 గ్రాముల గంజాయితో పాటు ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్‌ఐ గోవర్ధన్, స్థానిక పోలీసులు భీముడు, ప్రవీణ్, హోంగార్డు రమేష్ వీరితో పాటు మరి కొంత మంది పోలీస్ సిబ్బంది ఉన్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ 25 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. వీరిపై నార్కోటిక్ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

సీనియర్ జర్నలిస్టులకు రూ. 10వేల పింఛన్ ఇవ్వాలి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్

అచ్చంపేట టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ జర్నలిస్టులకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం రూ.100కోట్లు కేటాయిస్తామని ప్రకటించి, రూ.40కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రూ.100 కోట్లు కేటాయించి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖ రికార్డులను పరిశీలించి పత్రికా రంగంలో 20 ఏళ్లు పనిచేసిన సీనియర్ జర్నలిస్టులకు ప్రతీనెల రూ.10వేలు పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కమిటీ సభ్యులు రామచంద్రం, కాలూరి శ్రీను, దూమర్ల భాస్కర్, బాలకృష్ణ, శ్రీశైలం, కళ్యాణ్, మల్లికార్జున్, రవికాంత్, లక్ష్మణ్, విష్ణు పాల్గొన్నారు.

ప్రయాణికురాలికి బ్యాగ్ అప్పజెప్పిన కంట్రోలర్



బస్సులో మరిచిపోయిన బ్యాగ్‌ను బాధిత మహిళకు అప్పగిస్తున్న కంట్రోలర్ నిరంజన్

పెద్దకొత్తపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ నుంచి వస్తున్న ఓ ప్రయాణికురాలు బస్సులో బ్యాగ్ మరచిపోతే, ఆర్టీసీ అధికారులు ఆ బ్యాగును తిరిగి అప్పగించిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే.. పార్వతి అనే మహిళ ప్రయాణికురాలు ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఎక్కి పెద్దకొత్తపల్లిలో దిగింది. దిగే క్రమంలో ఆమె తన వెంట తెచ్చుకున్న ఓ బ్యాగును బస్సులోనే మరచిపోయింది. వెంటనే అక్కడే ఉన్న ఆర్టీసీ పాయింట్ కంట్రోలర్ నిరంజన్‌కు విషయాన్ని తెలిపింది. దీంతో ఆయన బస్సు నంబర్ ఆధారంగా కొల్లాపూర్‌లోని ఆర్టీసీ అధికారులకు విషయం తెలిపారు. అక్కడి అధికారులు బస్సు కొల్లాపూర్‌కు చేరకోగానే బస్సులో వెతికి, ఆ బ్యాగును తిరిగి పెద్దకొత్త పల్లి వైపు వస్తున్న మరో బస్సులో పంపారు. ఎట్టకేలకు ఆర్టీసీ అధికారులు సమన్వయం తో పని చేసి, సదరు ప్రయాణికురాలికి బ్యాగును అందజేసి, ప్రయాణికులచేత కృత జ్ఞతలు పొందారు. ఆ బ్యాగులో రూ.3వేల నగదు, ఆధార్‌కార్డు, రెండు ఏటీఎం కార్డులు ఉన్నాయి. సదరు ప్రయాణికురాలు పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి గ్రామ సమీపంలోని మైసమ్మ దేవత దర్శనం కోసం వచ్చారు.

యువకుల శ్రమదానం

- విద్యుత్ వైర్లకింద చెట్లను తొలగించిన యువకులు



గుమ్మకొండలో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తున్న గ్రామ యువకులు

తిమ్మాజిపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గుమ్మకొండలో కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తుతోంది. విద్యుత్ బుడ్డి పడిపోవడంపై పలు పర్యాయాలు విద్యుత్ అధికారులకు సమాచారమిచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన యువకులు పలువురు విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను నరికి పరిసరానలు శుభ్రం చేశారు. పాఠశాల సమీపంలో విద్యార్థులకు, వాహనదారులకు తిప్పలు తప్పించారు. అదేవిధంగా దేవాలయానికి వెళ్లే దారిలోనూ చెట్లను నరికారు. యువకుల శ్రమదానాన్ని గ్రామస్థులు అభినందించారు.

సదా మీ సేవలో..
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి
గద్వాల జిల్లా : 9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా : 8374394441
నారాయణపేట జిల్లా : 9985456557
వనపర్తి జిల్లా : 9010937550
పత్రిక పంపిణీలో ఏవైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.
సర్క్యులేషన మేనేజర్ : 9985411170

మళ్లీ పనిలోకి చిన్నారులు

కేటీదొడ్డి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని ప్రభుత్వం బడి బాట కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ, వ్యవసాయ పొలాలకు తిరిగి పిల్లలను బడికి పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం చిన్నారులను దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇంతరకు బాగానే ఉన్నా.. బడిలో చేర్పించిన చిన్నారులను తల్లిదండ్రులు వారం తర్వాత యథావిధిగా తమ పిల్లలను పనుల్లోకి తీసుకెళ్తున్నారు. మండలంలోని కేటీదొడ్డి, నందిన్నె, గువ్వలదిన్నె, కొండాపురం, వెంకటాపురం, ఇర్కిచేడు, పాగుంట, కుచినెర్ల, మల్లాపురం, మల్లాపురం తండా తదితర గ్రామాల్లో బడిఈడు పిల్లలు పత్తిపొలాల్లో పనులు చేస్తున్నారు. ముఖ్యంగా 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులే కూలీ పనులకు వెళ్తున్నారు.

● ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందించి నాణ్యమైన విద్యను బోధిస్తున్నా చాలా మంది తమ పిల్లలను పాఠశాలలకు పంపడం లేదు. ప్రతీ సంవత్సరం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభించినప్పుడు రెండు నెలల వరకు మాత్రమే విద్యార్థులు పాఠశాలలకు వస్తున్నారు. అనంతరం సీడ్‌పత్తి క్రాసింగ్ మొదలైతే అప్పటి నుంచి 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు దాదాపు సగానికి పైగా పాఠశాలలకు రావడంలేదు. దాదాపు రెండు నెలల వరకు విద్యార్థులు సీడ్‌పత్తి క్రాసింగ్ చేస్తారు. పనుల్లో పెట్టుకునే యజమానులు కూడా ఎక్కువ శాతం పిల్లలనే పనుల్లో పెట్టుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. పిల్లలైతే ఎక్కువ సమయం పని చేస్తారని, చెప్పిన పనులు తొందరగా చేస్తారని దాదాపు అన్ని గ్రామాల్లో పిల్లలనే తీసుకుంటున్నారు. అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు, పత్తిపొలాల్లో పనులు పెట్టుకుంటున్న యజమానులకు అవగాహన కల్పిస్తున్నారే తప్పా, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్లే వారిలో ఎలాంటి మార్పు రాక ఏటా పిల్లలను కూలీ పనులకు పెట్టుకుంటున్నారు. సీడ్‌పత్తి క్రాసింగ్ అనంతరం నెల రోజులు గడిచిన తర్వాత పొలాల్లో పత్తి పగలడంతో మళ్లీ పిల్లలను పత్తి తెంపడానికి పంపిస్తున్నారు. కొంతమంది తమ పిల్లలను తీసుకొని నెల, రెండు నెలల వరకు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. పనిప్రాంతంలోనే గుడారాలు ఏర్పాటు చేసుకొని పనులు అయిపోయేంత వరకు ఉంటున్నారు. జనవరి వరకు పత్తి పనులు పూర్తయిపోతాయి. ఆ తర్వాత మళ్లీ పిల్లలను పాఠశాలలకు పంపుతున్నారు. ఇలా దాదాపు నాలుగు, ఐదు నెలలు పిల్లలు పత్తి పనుల్లో ఉంటూ, చదువుకు దూరమవుతున్నారు. అరకొరగా చదువుకోవడం వల్ల చదువులో వెనుకబడుతున్నారు.

▸▸ అధికారులు అవగాహన కల్పిస్తున్నా మారని తీరు

▸▸ మండలంలో విద్యకు దూరమవుతున్న విద్యార్థులు



నందిన్నెలో పత్తి పొలంలో విద్యార్థితో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

చట్టపరంగా చర్యలు తీసుకుంటాం



విద్యార్థులను పనులకు పంపే తల్లిదండ్రులపై, పనిలో పెట్టుకునే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. బడిబయట ఉన్న పిల్లలందరూ పాఠశాలలకు వచ్చి చదువుకునే విధంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. పిల్లలను పనుల్లో పెట్టుకునేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బడిబయట ఉన్న పిల్లలను పూర్తిస్థాయిలో బడికి వచ్చేలా కృషి చేస్తాం.

- వెంకటేశ్వరరావు, ఎంఈవో

న్యూస్ బాక్స్

సబ్సిడీపై మినుము విత్తనాలు

● ఏవో నాగార్జునరెడ్డి

అలంపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సబ్సిడీపై మినుము పంట విత్తనాలు అందిస్తున్నామని అలంపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి నాగార్జునరెడ్డి ఆదివారం తెలిపారు. ఒక రైతుకు గరిష్ఠంగా ఎకరాకు 3 బస్తాల చొప్పున మొత్తం 2 ఎకరాల 20 గుంటల వరకు ఇస్తామని, ఒక బస్తా 4కిలోలు ఉంటుందని తెలిపారు. రైతులు తమ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ప్రజా సమస్యలపై పోరాడుదాం

● పోరాట సమితి మండల అధ్యక్షుడు గోవిందు

ధరూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై తాము నిరంతర పోరాటాలు సాగిస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు అన్నారు. సమితి సభ్యులు పలుగ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఆదివారం ధరూర్ మండల కేంద్రంలోని పోరాట సమితి కార్యాలయం వద్ద కోర్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోవిందు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్ కమిటీ సభ్యులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పోరాట సమితి ధరూరు మండల ఉపాధ్యక్షుడు అడవి ఆంజనేయులు, మునెప్ప, మల్దకల్, మండల కార్యదర్శి రాము, మండల నాయకులు జమ్మన్న, శాంతిరాజ్, జగదీష్, రామకృష్ణ, వీరేష్, స్వామి, గోవిందు, గుడిసె శివన్న, మహనంది, వెంకటేష్, వీరన్న ఉన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ భారీ ర్యాలీ



శాంతినగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు

వడ్డేపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌ఎస్‌ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం శాంతినగర్‌లో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పథ సంచలన్ పేరుతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

దేవాలయానికి వెండి వితరణ



ఆలయ అధికారులకు వెండి వితరణ చేస్తున్న భక్తులు

మల్దకల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వివిధ పనుల నిమిత్తమై సేకరిస్తున్న వెండి వితరణ కార్యక్రమానికి భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తున్నది. ఇందులో భాగంగా ఆదివారం బెంగుళూరు పట్టణానికి చెందిన భీమన్న, జయలక్ష్మి దంపతులు స్వామివారికి 100గ్రాముల వెండిని ఆలయ అధికారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో తాము భాగస్వాములం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు. ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మదుసూధనాచార్యులు రమేశాచార్యులు రవిఆచార్యులతో పాటు వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో సౌకర్యాల కల్పనకు కృషి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



మిషన్ భగీరథ ట్యాంక్ పైప్‌లైన్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ధరూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో నివశించే ప్రజలకు ప్రభుత్వ సహకారంతో అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ధరూర్ మండలంలోని ర్యాలంపాడు ఆర్‌అండ్ ఆర్ సెంటర్‌లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైప్‌లైన్ ఎమ్మెల్యే భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 900లీటర్ల వాటర్ ట్యాంక్ పైప్‌లైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు.

తాగునీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మా ణం చేపట్టి పైప్‌లైన్ ద్వారా ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్లు అందిస్తామని తెలిపారు. త్వరగా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో అన్నిసదుపాయాలు కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వ సహాయ సహకారాలతో ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, విజయ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, యుగంధర్ గౌడ్, నాగులుయాదవ్, సంగాల నర్సింహులు, నాగన్న, హనుమంతు రుఎడ్డి, పురుషోత్తం, కార్యకర్తలు ఉన్నారు.

రోడ్ల అభివృద్ధి పేరుతో రాజకీయ డ్రామా

● ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి కరువు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



మాట్లాడుతున్న రామాంజనేయులు

గద్వాల టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.316కోట్ల నిధులు మంజూరయ్యాయంటూ స్థానిక ఎమ్మెల్యే చేసిన ప్రకటన హాస్యాస్పదమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. 12ఏళ్ల పాటు అధికార పార్టీలో ఉన్న తాను కనీసం రోడ్లు మరమ్మతు గురించి కూడా పట్టించుకోకుండా నిధులు మంజూరు గురించి మాట్లాడితే నమ్మేవారు ఎవరూ లేరన్నారు. ఆదివారం పట్టణంలోని డీకే బంగ్లాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీజేపీ నాయకులు ఎమ్మెల్యేపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సమావేశంలో మాట్లాడిన రామాంజనేయులు, 2014 నుంచి ఇప్పటి వరకు ఏ పార్టీ అధికారంలో ఉన్నా అందులోనే ఉంటూ అభివృద్ధి గురించి పదేపదే వల్లె వేస్తున్న ఎమ్మెల్యే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎన్ని నిదులు తెచ్చారో ప్రజలకు వివరించాలన్నారు. తాను పార్టీ మారింది కూడా అభివృద్ధి కోసమేనని చెబుతూ గడచిన ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గంలో సాధించిన అభివృద్ధి ఏమిటో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనం కోసం పార్టీలు మారడం తప్పా నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసింది ఏమీలేదన్నారు. డీకే అరుణ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా ఇప్పటి వరకు కొత్తగా వచ్చిన అభివృద్ధి కార్యక్రమం ఏవీ లేవన్నవి అందరికీ తెలుసున్నారు. ఈ విషయంలో తాము బహిరంగంగా చర్చకు కూడా సిద్ధమని సవాల్ విసిరారు. సమావేశంలో నాయకులు బండల వెంకట్రాములు, మీర్జాపురం రామచంద్రారెడ్డి, శ్యామ్‌రావు, రజక జయశ్రీ, ధరూర్ కిస్టన్న, దేవదాసు, శ్రీనివాసులు, హనిమిరెడ్డి, చిత్తారి కిరణ్, కృష్ణంరాజు, మోహన్ ఉన్నారు.

పాగుంట జాతరలో వసూళ్ల దందా

● చిరు వ్యాపారుల నుంచి అందినకాడికి దోచుకున్న వైనం

● కానిస్టేబుల్ గద్వాలకు అటాచ్

కేటీదొడ్డి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పొట్టకూటి కోసం వివిధ ప్రాంతాల్లో జరిగే బ్రహ్మోత్సవాల్లో గుడారాలు వేసుకొని వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులతో కొంతమంది డబ్బులు వసూలు చేస్తూ వారి కడుపు కొడుతున్నారు. ఏటా మండలంలోని వెంకటాపురం సమీపంలో జరిగే పాగుంట వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు జరిగే జాతరలో వివిధ ప్రాంతాల నుంచి చిరు వ్యాపారులు వచ్చి గుడారాలను ఏర్పాటు చేసుకొని మిఠాయి దుకాణాలు, చిన్న పిల్లల ఆట వస్తువులు, ఇంటి సామగ్రి, గాజుల దుకాణాలు, మటన్, చికెన్ దుకాణాలతో పాటు వివిధ రకాల దుకాణాలను ఏర్పాటు చేసుకొని వాటిని అమ్ముకొని జీవనం గడుపుతుంటారు. అలాంటి వ్యాపారుల దగ్గర దర్జాగా కొంతమంది పోలీసు అధికారులతో పాటు, వివిధ శాఖల అధికారులు మామూళ్ల వసూలు చేస్తున్నారు. ఒక్కో దుకాణానికి ఒక్కో రేటు ప్రకారం రూ.1000 నుంచి రూ.3000 వరకు వసూలు చేశారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతరలో దుకాణాలు వేసుకొని బతకడం బదులు కూలీ పనులు చేసుకొని బతకడం మేలని చిరు వ్యాపారులు వాపోతున్నారు. జాతరలో వందకు పైగా దుకాణాలు వెలిశాయి. డబ్బులు వసూలు చేసింది పోలీస్ శాఖ, దేవాదాయ శాఖ, విద్యుత్, ఎక్సైజ్ శాఖా లేక ఇతర అధికారుల అని చెప్పడానికి వ్యాపారులు జంకుతున్నారు. రథోత్సవం నుంచి వర్షం పడుతుండడంతో వ్యాపారం అంతంతమాత్రంగానే సాగుతుందని వాపోయారు. పోలీస్ అధికారులు కూడా వసూలు చేయడం, డబ్బులు పంచుకునే విషయంలో తేడా రావడంతో అందులో ఉన్నవారే ఈ విషయం బయటికి చెప్పడంతో పోలీసు ఉన్నతాధికారులు కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌లో పని చేసే ఓ కానిస్టేబుల్‌ను ఏఆర్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై గద్వాల సీఐ టంగుటూరి శ్రీనుని వివరణ కోరగా ఈ విషయంపై తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని, ఏఆర్‌కు కూడా కానిస్టేబుల్‌ను అటాచ్ చేసినట్లు తమకు అధికారికంగా రాలేదన్నారు. కాగా ఈ వ్యవహారం సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో విచారణ చేస్తున్నామని తెలిపారు. వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు.

భక్తిశ్రద్ధలతో స్వాముల ఆరాధన



పైపాడులో స్వాముల ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న గ్రామస్థులు

వడ్డేపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): శాంతినగర్ సమీపంలోని పైపాడు శ్రీ సద్గురు ఆదినారాయణస్వామి ఆశ్రమంలో ఆదివారం శ్రీస్వాముల 38వ వార్షిక ఆరాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సద్గురు ఆదినారాయణ స్వామి కుమారుడు ప్రసాద్ స్వాములు, ప్రభావతమ్మ దంపతులు ఆశ్రమంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారి మనుమలు చంద్రశేఖర్ స్వాములు, కొంకల ఆదినారాయణ స్వామి భక్త బృందంచే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

అనంతరం స్వామివారి చిత్రంతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో డీవైఎస్‌వో, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్లు



గద్వాల ఇండోర్ స్టేడియంలో ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

● డీవైఎస్‌వో కృష్ణయ్య

గద్వాలఅర్బన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీవైఎస్‌వో కృష్ణయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 విభాగాల్లో బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలకు డీవైఎస్‌వో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కావున ప్రతీఒక్కరు ఏదైనా ఒక క్రీడను ఎంచుకుని సాధన చేయాలన్నారు. అనంతరం ఎస్‌జీఎఫ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల నుంచి 750 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. నవంబరు 1న బాదేపల్లిలో అండర్-14 జోనల్‌స్థాయి పోటీలు ఉంటాయన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారు జోనల్‌స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు హైమావతి, శ్రీనివాసులు, నాగేశ్‌బాబు, బషీర్, బీసన్న, జగదీశ్, సతీశ్, స్రవంతి, సుహాసిని, రాఘవేంద్ర, దేవేందర్ ఉన్నారు.

రిజర్వేషన్ల సాధనకు ఐక్య పోరాటం

● బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ బాబు

● నవంబరు 9న జిల్లా సదస్సుకు నిర్ణయం



మాట్లాడుతున్న బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ బాబు

గద్వాల టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా సంఘటిత శక్తిగా మారాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది మధుసూదన్‌బాబు కోరారు. ఈ దిశగా సాగుతున్న పోరాటంలో ప్రతి బీసీ బిడ్డ భాగస్వామి కావాలన్నారు. ఆదివారం పట్టణంలోని తెలంగాణ జనసమితి కార్యాలయంలో బీసీ కులసంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన మధుసూదన్‌బాబు, ఆర్థిక వెనుబాటుతనంతో అగ్రకులాలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఆగమేఘాలపై చట్టం సిద్ధం చేసిన బీజేపీ ప్రభుత్వానికి బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం రాజ్యాంగ నిబంధనలు అడ్డురావడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ శాతాన్ని 42 శాతానికి పెంచుతూ చట్టం రూపొందించిన కేంద్రం దానిని ఆమోదించక పోవడం దౌర్భాగ్యమన్నారు. సమావేశంలో మాట్లాడిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, ఆవాజ్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అతిక్‌ఉర్ రెహమాన్‌లు, మనువాద సంస్కృతిని నరనరాన జీర్ణించుకున్న బీజేపీ నాయకులు రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్రలు పన్నుతున్నారని కోరుతున్నారు. కాగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం సాగే పోరాటంలో భాగంగా నవంబరు 9న పట్టణంలోని వాల్మీకి భవనంలో జిల్లా సదస్సు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో టీపీఎఫ్, బీఆర్‌ఎస్వీ, ఇతర సంఘాల నాయకులు ప్రభాకర్, నాగన్న, ఎండీ సుభాన్, కురువ పల్లయ్య, ఉప్పేరు నరసింహ, వినోద్, గోపాల్‌యాదవ్, మక్బూల్, దామోదర్, సాదతుల్లా, చిన్న, కృష్ణ, రాకేష్, లివింగ్‌స్టన్, లక్ష్మన్న ఉన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

గద్వాల అర్బన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాతహౌసింగ్‌బోర్డు కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 28వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వైండింగ్ రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల రద్దు చేశామన్నారు. కావున సమావేశానికి ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు హాజరై ఆలయ అభివృద్ధికి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Kurnool, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Sri. Mallepogu Nagarjuna, S/o Late. Maddilety, Resident of H.No.5-51, Pullur Village, Undavelly Mandal, Jogulamba Gadwal Dist,** by keeping the below mentioned property of him, as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

The property is residential open plot bearing No.10 with door No 11-11-A5 (Dilapidated), in Sy.No.451/E of Pullur village, with in Sub Registration office of Alampoor and Dist. Registration office of Mahaboob Nagar and bounded as follows. **East:** N.H.44 (7), **West :** Land of others, **North:** Site of Mallepogu Trivikram (Vendor), **South:** Land of others,
Total Extent : 1016.66 Sq. Yards.

Byreddy Venkata Ramana Reddy
Advocate, Kurnool, Cell:94400 79646

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



బాసు హనుమంతు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

గద్వాల న్యూటౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గద్వాల నియోజకవర్గం కే.టి.దొడ్డి మండల పరిధిలోని ఈర్లబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, పెద్దబావి వీరేష్, మల్కా శ్రీను, జేసీబీ రంగన్నతో పాటు మరికొందరు నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బాసుహనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాలోని ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాసుహనుమంతు నాయుడు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మోనేశ్, రాయాపురం వీరేశ్, ప్రహ్లాద్, వెంకటేశ్‌యాదవ్, రజని బాబు, ఉన్నారు.

జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

గద్వాల సర్కిల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 2న తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గద్వాలలో నిర్వహించే జిల్లా మొదటి మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ పేర్కొన్నారు. గద్వాలలోని సీపీఐ(ఎంఎల్) పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ పాఠశాలల్లో 1,350 మంది మధ్యాహ్న భోజన పథక కార్మికులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. వారికి నెలకు రూ.10 వేల వేతనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వంట కార్మికులకు గత ఆరు నెలలుగా బిల్లులు రాకపోవడంతో కుటుంబం గడవడమే ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. ప్రతీనెల 10వ తేదీ లోపు కార్మికుల ఖాతాలో వేతనం జమ చేయడంతో పాటు వారికి పని భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి హనుమంతు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు చాంద్‌పాష, రాజు, ఎండీ పాష, రహమాన్ పాల్గొన్నారు.